ఘనంగా హనుమాన్ జయంతి

హనుమాన్ చాలీసా పారాయణం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి

మహదేవపూర్(కాళేశ్వరం) /టేకుమట్ల/ భూపాలపల్లి రూరల్/ ఏటూరునాగారం, ఏప్రి ల్ 12 : హనుమాన్ చిన్న జయంతిని పురస్కరించుకొని ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. కాళేశ్వరం హనుమాన్ దేవాలయంలో ప్రధాన అర్చకుడు త్రిపురారి కృష్ణమూర్తిశర్మ ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. ఈవో మహేశ్, సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్ పాల్గొన్నారు. టేకుమట్ల మండలకేంద్రంలోని శివరామాంజనేయ ఆలయంలో పూజారి వొల్లాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తాంజనేయుడికి చందన అభిషేకం చేసి, తులసి, జిల్లెడు మాలలతో అకలంరించారు. భూపాలపల్లి పట్టణంలోని మంజూర్‌నగర్ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఆలయ ధర్మకర్త, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి హాజరయ్యారు. గండ్ర జ్యోతి, భక్తులు హనుమాన్ చాలీసా 108 సార్లు పారాయణం చేశారు. అనంతరం నామాల శంకరయ్య – అనిత భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం 6గంటలకు నిర్వహించే సహస్ర దీపాలంకరణలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని జ్యోతి కోరారు. ఏటూరునాగారం మండలకేంద్రంలో హనుమాన్ మాలాధారణ భక్తులు బైక్ ర్యాలీ నిర్వహించారు. క్రాస్ రోడ్డులోని హనుమాన్ దేవాలయం నుంచి ఐటీడీఏ, వై జంక్షన్, బస్టాండు, రామాలయం, శివాలయం మీదుగా ఓడ వాడలోని ఆంజనేయస్వామి ఆలయం వరకు హనుమాన్ విజయోత్సవం సందర్భంగా జెండాలతో ర్యాలీ చేపట్టారు. వేడుకల్లో భజరంగ్‌దళ్ జిల్లా కన్వీనర్ సుంకరి ప్రవీణ్, మండల కమిటీ అధ్యక్షుడు వద్ది నరేశ్, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులకు నగదు అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పేదింటి పెళ్లికి ఆర్థిక సాయం

ఏటూరునాగారం, ఏప్రిల్ 12 : మండలకేంద్రంలోని ఓ నిరుపేద కుటుంబంలో జరిగే వివాహానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు అండగా నిలిచారు. మూడో వార్డులో ఎరకట్ల కృష్ణ–రమాదేవి దంపతులు కుమార్తె రాజేశ్వరి వివాహం నిశ్చయమైంది. విషయం తెలుసుకున్న లక్ష్మీనర్సింహారావు రూ.10 వేలు ఆర్థిక సాయం చేస్తానని ప్రకటించారు. ఈ మేరకు శనివారం నగదును కృష్ణ–రమాదేవికి పార్టీ నాయకులు అందచేశారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు ఖాజాపాషా, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, తాడూరి రఘు, బాస పుల్లయ్య, కాకులమర్రి భాస్కర్‌రావు, కుమ్మరి చంద్రబాబు, జాడి భోజారావు, కాళ్ల రామకృష్ణ, ఖలీల్, బట్టు రమేశ్, మెరుగు వెంకటేశ్వర్లు, ముస్తాఫా, పర్వతాల ఎల్లయ్య, వావిలాల ముత్తయ్య, దేపాక రాంబాబు, దేపాక శ్రీరాములు, రవి పాల్గొన్నారు.

రామప్పను సందర్శించిన విదేశీయులు

ములుగురూరల్, ఏప్రిల్12 : ప్రపంచ వారసత్వ సంపద అయిన రామప్ప దేవాలయాన్ని శనివారం స్వీడన్ దేశస్తులు లుకాస్, అలెక్స్, మార్టిన్, జాన్ సందర్శించారు. రుద్రేశ్వరస్వామిని దర్శించుకున్న అనంతరం గైడు వెంకటేశ్ ఆలయ నిర్మాణ శైలి, శిల్ప కళ సంపదను వారికి వివరించారు. రామప్ప శిల్పకళ చాలా అద్భుతంగా ఉందని వారు కొనియాడారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కావలెను

jobs Apply Now!

★హన్మకొండ చౌరస్తాలోని మందుల షాప్ లో పని చేయుటకు సేల్స్‌మెన్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను EXP 2 సం॥ అనుభవం కలవారికి ప్రాధాన్యత సెల్. 8008682125,జీవన్‌లాల్ & సన్స్ మెడికల్ స్టోర్స్ మెయిన్ రోడ్ చౌరస్తా హన్మకొండ.

NTW-000

WANTED TEACHERS

★Wanted Male & Female Teachers for Nursery to 10th for all Subjects, Handsume Salary for Fluent English PET, Warden, Cook, Watchman also Wanted Elohim School. 7702026999, 9390112329

NTW-000

PLOT FOR SALE

★ గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్లు మచ్చాపూర్ బస్టాండు ప్రక్కన అతి తక్కువ ధరలో అమ్మకమునకు కలవు. టెక్స్‌టైల్ పార్కుకు 10 ని॥ల జర్నీ. సెల్: 7702026999, 9390112329

NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.

NTW-326545

PLOT FOR SALE

★Jangaon DTCP Open Plots Reasonable Price, Clear Title, Prime Location by: SSVPD'S. 7382126789.

NT-329249

PLOT FOR SALE

★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.

NT-329891

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777135

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777557

JANGAON - 9182777565

ములుగు జిల్లాలో మంత్రి సీతక్క పర్యటన

పలు గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభం

ఇండ్లు కోల్పోయిన బాధితులకు నగదు, సరుకులు అందిస్తున్న మంత్రి సీతక్క

ములుగురూరల్/గోవిందరావుపేట/తాడ్వాయి, ఏప్రిల్ 12 : ములుగు జిల్లాలో మంత్రి సీతక్క శనివారం జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. రూ.9లక్షలతో జంగాలపల్లిలోని ఎస్సీకాలనీలో అంతర్గత సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కాసిందేవిపేట నుంచి కన్నాయిగూడెం వరకు రూ.కోటి 83లక్షలతో మరమ్మతు పనులు, కాసిందేవిపేట గ్రామంలో రూ.27.50లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులను, రాయినిగూడెం నుంచి యాపలగడ్డ వయా కొత్తూరు వరకు రూ.కోటి40లక్షలతో బీటీ రోడ్డు పనులు, రాయినిగూడెంలో రూ.20ల సీసీ రోడ్డు పనులు, పెగడలపల్లిలో రూ.11.39లక్షలతో మిషన్ భగీరథ(ఇంట్రా) విభాగం నుంచి తాగునీటి బావి నిర్మాణ పనులు, ఎస్సీ కాలనీలో రూ.15లక్షలతో సీసీ రోడ్డు పనులు, రూ.20లక్షలతో నూతన జీపీ భవన నిర్మాణ పనులు, సర్వాపురంలో రూ.10లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు, లాలాయిగూడెం ఎస్సీ కాలనీలో రూ.10లక్షలతో సీసీ రోడ్డు పనులు మంత్రి ప్రారంభించారు. అదేవిధంగా సర్వాపురం నుంచి అంకన్నగూడెం వయా జగ్గన్నగూడెం రోడ్డుపై రూ.5కోట్లతో వంతెన నిర్మాణ పనులు ప్రారంభించారు. ములుగు మండలం కొత్తూరు దేవునిగుట్టపై ఉన్న పురాతన ఆలయాన్ని అభివృద్ధి చేయడంతోపాటు భక్తులకు సౌకర్యాలు కల్పించాలని కోరుతూ మంత్రి సీతక్కకు ఆలయ కమిటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. రాయినిగూడెం గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో స్త్రీ శిశు సంక్షేమశాఖ సెక్రటరీ అనితా రామచంద్రంతో కలిసి పోషణ పక్షం కార్యక్రమాన్ని ప్రారంభించారు. 'కన్నవారి కన్నీటి పాట' సీడీని ఆవిష్కరించారు. గోవిందరావుపేట మండలంలోని దుంపిల్లగూడెంలో ఇటీవల కురిసిన వర్షాలతో ఇండ్లు ధ్వంసమైన వారికి ప్రభుత్వ తక్షణ సాయంగా రూ.2500, పార్టీ తరపున నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. పంట నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకుంటామన్నారు. తాడ్వాయి మండలంలోని మొండ్యాలతోగు గొత్తికోయగుడెంను సందర్శించారు. పాఠశాల విద్యార్థులతో మాట్లాడారు. రేషన్‌షాపుల ద్వారా పంపిణీ చేసిన సన్నబియ్యంతో చేసిన భోజనాన్ని వారితో కలిసి భుజించారు. ఆయా కార్యక్రమాల్లో మంత్రి వెంట, అదనపు కలెక్టర్ సంపత్ రావు, తహసీల్దార్లు విజయ్‌భాస్కర్, సృజన్‌కుమార్, పీఆర్ ఈఈ అజయ్‌కుమార్, గోవిందరావుపేట ఎంపీడీవో జవహర్‌రెడ్డి, ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు ప్రత్యేక దవాఖాన ఏర్పాటు చేయాలి

కృష్ణ కాలనీ, ఏప్రిల్ 12 : సింగరేణి కార్మికులకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవన్‌లో ఆయన మాట్లాడారు. కార్మికులకు అనారోగ్యం వస్తే ప్రైవేట్ వైద్యానికి రిఫర్ చేస్తున్నారని, అందుకుగాను వైద్య ఖర్చులకు ఏటా రూ.200 కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. రూ.100 కోట్లతో హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేస్తే కార్మికులకు సులువుగా నాణ్యమైన వైద్యం అందుతుందన్నారు. ఈ విషయంపై ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా యాజమాన్యం, ప్రభుత్వం దృష్టికి స్ట్రక్చర్ మీటింగ్ లో తీసుకెళ్లగా, యాజమాన్యం సైతం అనుకూలంగానే స్పందించిందన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గురింజ పెళ్లి సుధాకర్‌రెడ్డి, కాంట్రాక్ట్ కార్మికుల ఇన్‌చార్జి నూకల చంద్రమౌళి, గణేశ్, చేరాలు, అస్లాం వెంకటస్వామి, సోతుకు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీల్డ్ కొటేషన్ ద్వారా పనుల కేటాయింపు

మంగపేట, ఏప్రిల్ 12 : మండలంలోని మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో మే నెలలో నిర్వహించనున్న స్వామివారి కల్యాణ బ్రహ్మోత్సవాల్లో వివిధ ఏర్పాట్లు, పనుల కోసం సీల్డ్ కొటేషన్ ద్వారా టెండర్ నిర్వహించి పనుల కేటాయింపు జరుపనున్నట్లు ఈవో సత్యనారాయణ శనివారం తెలిపారు. నేటి నుంచి ఈనెల 17న ఉదయం 11 గంటల వరకు రూ.5వేల ధరావతు డీడీ రూపేణా, రూ.500 నగదు రూపేణా దేవస్థాన కార్యాలయంలో చెల్లించి కొటేషన్ షెడ్యూల్ పొందవచ్చన్నారు. ఈనెల 17న మధ్నాహ్నం ఒంటి గంటకు దేవాదాయశాఖ అధికారుల పర్యవేక్షణలో బహిరంగ వేలం పాట ద్వారా టెండర్ ఖరారు చేయనున్నట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9963221704లో సంప్రదించాలని ఈవో తెలిపారు.

ఇసుక క్వారీల్లో ఆగని అక్రమ వసూళ్లు

మహదేవపూర్ (కాళేశ్వరం), ఏప్రిల్ 12 : మండలంలోని అంబట్‌పల్లి, బొమ్మాపూర్, ఎల్కేశ్వరం, పల్గుల, అన్నారం గ్రామాల్లో నిర్వహిస్తున్న ఇసుక క్వారీల్లో అక్రమ వసూళ్లు ఆగడం లేదు. కొంత కాలంగా ఎక్స్‌ట్రా బకెట్ దందా నిలిపేయడంతో అక్రమార్కులు మరో కొత్త దందాకు తెరలేపారు. ఆ యా క్వారీల వద్ద ఇసుక లోడింగ్, ఆపరేటర్ చార్జీలు, లోకల్ సీరియల్ పేరిట వసూళ్లకు పాల్పడుతున్నారు. ఒక్కో లారీకి రూ.2 నుంచి రూ.4 వేల వరకు వసూలు చేస్తున్నట్లు సమాచారం. టీజీ ఎండీసీ అధికారుల పర్యవేక్షణ లేక ఇసుక క్వారీల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ వసూళ్లపై నిఘా పెట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

14న బిల్డ్ కార్మికుల పాదయాత్ర

మంగపేట, ఏప్రిల్ 12 : మండలంలోని కమలాపురం బిల్ట్ ఫ్యాక్టరీకి చెందిన కార్మికుల సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్‌తో మానవ హక్కుల వేదిక ఉమ్మడి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 14న ఉదయం 8గంటలకు ఏటూరునాగారం ఐటీడీఏ నుంచి కమలాపురం అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించనున్న పాదయాత్రను విజయవంతం చేయాలని మానవ హక్కుల వేదిక తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బాదావత్ రాజు, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు అద్దునూరి యాదగిరి, ప్రధాన కార్యదర్శి వీ దిలీప్ పిలుపునిచ్చారు. ఈ మేరకు వారు శనివారం మాట్లాడారు. మూతపడిన బిల్ట్ కర్మాగారాన్ని తెరిచి ఆర్థికంగా నష్టపోయిన కార్మికులకు న్యాయం చేయాలని నిర్వహిస్తున్న ఈ పాదయాత్రలో వివిధ ప్రజాసంఘాలు, బిల్ట్‌కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

నాసిరకంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులు

కాంట్రాక్టర్ నాసిరకంగా చేస్తున్న సీసీ రోడ్డు పనులు

గణపురం, ఏప్రిల్ 12: మండలకేంద్రంలోని పాత నలందా పాఠశాల ఏరియాలో సీసీ రోడ్డు పనులు నాసిరకంగా జరుగుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదు. పీఆర్ ఏఈ దగ్గర ఉండి సీసీ వేయించాల్సి ఉండగా కన్నెత్తి కూడా చూడకపోవడంపై స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. సదరు అధికారి పనులు చూడకుండానే గ్రామ పంచాయతీలో కూర్చొని బిల్లులు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సీసీ రోడ్డు నిర్మాణం చేసేటప్పుడు ముందుగా రోడ్డు ఎత్తు కోసం మొరం, కంకర పోసి రోలర్‌తో తొక్కించాల్సి ఉంది. కానీ, సదరు కాంట్రాక్టర్ ఏదీ చేయకుండానే భూమిపైనే రోడ్డు వేస్తుండడంతో ప్రజలు ఆక్షేపిస్తున్నారు. అధికారులు స్పందించి నాణ్యతతో సీసీ రోడ్డు వేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గుండెపోటుతో ఎంపీడీవో మృతి

మొగుళ్లపల్లి, ఏప్రిల్ 12 : ఎంపీడీవో మహ్మద్ హుస్సేన్ (61) గుండెపోటుతో శనివారం మృతి చెందాడు. చిట్యాల మండలంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న సమయంలో ఆయన ప్రమోషన్‌పై మొగుళ్లపల్లికి ఎంపీడీవోగా వచ్చారు. వచ్చే నెలలో ఉద్యోగ విరమణ ఉండడం, ఇంతలోనే ఆయన గుండెపోటుతో మృతిచెందడంపై ఉద్యోగులు, రాజకీయ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

మహ్మద్ హుస్సేన్ (ఫైల్)

పుష్కరాలకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న హెల్త్ డైరెక్టర్ రవీంద్ర నాయక్

భూపాలపల్లి రూరల్/ రేగొండ, ఏప్రిల్ 12 : సరస్వతీ పుష్కరాలకు యాక్షన్ ప్లాన్‌ను పకడ్బందీగా తయారు చేయాలని హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్ అన్నారు. శనివారం ఆయన జిల్లాలోని రేగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది వివరాలు, పని తీరును వైద్యాధికారి హిమబిందును అడిగి తెలుసుకున్నారు. రికార్డులు, ఆపరేషన్‌గది, ఫార్మసీ, రోగుల గదులను పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఆయన అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సిబ్బందికి వివరించారు. అక్కడి నుంచి భూపాలపల్లి జిల్లా వైద్యశాఖ అధికారి కార్యాలయం లో వైద్య సేవలపై వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. మే లో ప్రారంభం కానున్న సరస్వతీ పుష్కరాలకు యాక్షన్ ప్లాన్‌ను పకడ్బందీగా తయారు చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మెరుగైన వైద్య సేవ లు అందించాలన్నారు. మాతా శిశు సంరక్షణ సేవలు, వ్యాధి నిరోధక టీకాలు, నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్, లెప్రసీ, టీబీ తదితర వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో వరంగల్ డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబ శివరావు, డీవై డీఎంహెచ్‌వో డాక్టర్ కొమురయ్య, పీవోలు డాక్టర్ శ్రీదేవి, ప్రమోద్ కుమార్, సందీప్, డీపీవో చిరంజీవి, ఫార్మాసిస్టు సులక్షణ, సపోర్టింగ్ స్టాఫ్ మల్లయ్య, డెమో శ్రీదేవి, ఇన్‌చార్జి డీపీహెచ్ఎంవో శౌరిల్లమ్మ, వైద్య సిబ్బంది సుధ, రాము పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు సవరణ కక్ష సాధింపే : సీపీఐ

కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

కృష్ణకాలనీ, ఏప్రిల్ 12: ముస్లిం మైనార్టీలపై కక్ష సాధింపు కోసమే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆమోదించిందని సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. శనివారం కృష్ణకాలనీ ప్రధాన రహదారిలో సీపీఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా నిర్వహించగా రాజ్‌కుమార్ హాజరై మాట్లాడారు. వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తున్నదన్నారు. ఈ చట్టాన్ని అనేక రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు వ్యతిరేకిస్తున్నా టీడీపీ, జేడీయూ పార్టీల సహకారంతో ఓటింగ్ ద్వారా చట్టాన్ని ఆమోదించుకోవడం సిగ్గుచేటన్నారు. వెంటనే బిల్లును ఉపసంహరించుకోవాలని, లేకపోతే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్, నూకల చంద్రమౌళి, నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, యాకూబ్ పాషా, మట్టి కృష్ణ, మేడి శేఖర్, ఎండీ రజియా, ఇటుకల శ్రీలత, గడ్డం స్వరూప తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం నీలగిరి ప్లాంటేషన్‌లో కార్చిచ్చు

కాళేశ్వరం నీలగిరి ప్లాంటేషన్‌లో రగులుతున్న కార్చిచ్చు

మహదేవపూర్ (కాళేశ్వరం),ఏప్రిల్ 12 : కాళేశ్వరం నీలగిరి ప్లాంటేషన్‌లో శనివారం కార్చిచ్చు రగులుకుంది. గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో వేలాది మొక్కలు అగ్నికి ఆహుతయ్యాయి. అంతేకాకుడా పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగ కమ్ముకుంది. దీంతో స్థానిక ప్రజలు ఇండ్ల నుండి బయటికి పరుగులు తీశారు. బకెట్లతో నీటిని చల్లి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. కొందరు భక్తులు వంటలు చేసుకొని ఆర్పకుండా వెళ్లడం వల్లే కార్చిచ్చు రగులుకున్నట్లు స్థానికులు అనుమానిస్తున్నారు. అటవీశాఖ అధికారుల పర్యవేక్షణ లోపంలో అడవులు తగలబడి విలువైన వృక్ష సంపద నాశనం అవుతుందని, వన్యప్రాణులకు తీవ్ర హాని కలుగుతున్నదని పర్యావరణ ప్రేమికులు మండిపడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి అడవుల సంరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

కందకం చదును చేస్తున్న జేసీబీ సీజ్

వ్యర్థాలు, ప్లాస్టిక్‌ను సేకరిస్తున్న అటవీశాఖ ఉద్యోగులు

ఏటూరునాగారం, ఏప్రిల్ 12 : మండలకేంద్రంలోని ఐటీఐ పక్కనే ఉన్న అడవిలో అటవీశాఖ అధికారులు తీసిన కందకాన్ని జేసీబీతో చదును చేస్తుండగా సీజ్ చేసినట్లు ఎఫ్ఆర్‌వో అబ్దుల్ రెహమాన్ తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. మండలకేంద్రంలోని 197 కంపార్టుమెంట్ పక్కన స్థల యాజమాని తాహెర్ పాషా, జేసీబీ డ్రైవర్ లావుడ్యా సాయిలు ట్రెంచ్ మట్టిని చదును చేస్తున్నట్లు సమాచారం రావడంతో డీఆర్‌వో నారాయణ, ఇన్‌చార్జి బీట్ ఆఫీసర్ దయానంద్, బేస్ క్యాంపు సిబ్బంది అక్కడికి వెళ్లి పరిశీలించారు. ఏడు మీటర్ల పొడవు, రెండు మీటర్ల వెడల్పుతో ట్రెంచ్‌ను చదును చేసినట్లు గుర్తించామన్నారు. దీంతో జేసీబీని సీజ్ చేసినట్లు తెలిపారు. అలాగే చిన్నబోయిన పల్లి నుంచి మంగపేట వరకు అభయారణ్యంలో రోడ్డుకు ఇరువైపులా ప్లాస్టిక్ బాటిల్స్, పాలిథిన్ కవర్లు, సింగిల్ యూజ్ కవర్లు సేకరణ చేపట్టినట్లు రేంజ్ ఆఫీసర్ అబ్దుల్ రెహమాన్ తెలిపారు. వర్కర్లతో 200 కేజీల వరకు సేకరించి తొలగించినట్లు ఆయన చెప్పారు.

'గోదావరి హారతి'

కాళేశ్వరంలో గోదావరి నదికి హారతి ఇస్తున్న అర్చకులు

మహదేవపూర్ (కాళేశ్వరం), ఏప్రిల్ 12 : కాళేశ్వరంలో శనివారం గోదావరి నదీ హారతి నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమూర్తిశర్మ, ఉప ప్రధాన అర్చకులు ఫణీంద్ర శర్మ కాళేశ్వరముక్తీశ్వర ఆలయం నుంచి మంగళవాయిద్యాల నడుమ వేదమంత్రాలతో గోదావరి నది వద్దకు వెళ్లి నదీ హారతి కార్యక్రమం చేపట్టారు. ఆలయ ఈవో మహేశ్, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

బంజారాల్లో చైతన్యం కోసమే సమ్మేళనాలు

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 12 : బంజారాలందరినీ ఏకం చేసి వారిలో చైతన్యం తీసుకొచ్చేందుకే సమ్మేళనాలు నిర్వహిస్తున్నామని ఆల్ ఇండియా బంజార సేవా సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు రాములు నాయక్ అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని ఇల్లందు క్లబ్ ఆవరణలో బంజారాల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించగా ఆయన హాజరై మాట్లాడారు. లంబాడాలు ఆర్థిక, రాజకీయ, సామాజికంగా అభివృద్ధి సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. పార్టీలకతీతంగా ఫిబ్రవరి 15న సేవాలాల్ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

ఉచిత విద్య ప్రవేశ పరీక్ష

గణపురం, ఏప్రిల్ 12 : పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ సౌజన్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిభా వంతులైన గ్రామీణ నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్య అందించే లక్ష్యంతో టీఎస్ యాటీఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 24న జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రవేశ పరీక్షకు పేర్లు నమోదు చేసుకోవాలని సంఘం మండల అధ్యక్షుడు గోస్కుల వీరన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే 4, 5 ,6 తరగతి విద్యార్థులు అర్హత పరీక్ష రాసి 5, 6 ,7 తరగతుల్లో ప్రవేశం పొందాలని సూచించారు. అర్హత పొందిన విద్యార్థులు వారు ప్రవేశం పొందిన తరగతి నుంచి డిగ్రీ ఆపై విద్య వరకు ఉచిత హాస్టల్ ప్రవేశంతో ఉచిత విద్య అందజేస్తారన్నారు. గ్రామీణ నిరుపేదలు, తల్లిదండ్రులు లేని విద్యార్థులు అర్హులన్నారు. పరీక్షకు హాజరయ్యే వారు https://forms.gle/u hxD4Dj8oyxMUdPM7 గూగుల్ ఫామ్ ద్వారా, పూర్తి వివరాలకు 9948936911, 9949174837, 9553405934 నంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

ప్రజల ఆరోగ్యమే లక్ష్యం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

రేగొండ, ఏప్రిల్ 12 : ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణారావు అన్నారు. మండలంలోని తిరుమలగిరిలో ఎన్‌హెచ్ఎం నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన పల్లె దవాఖాన పక్కా భవనం, గోరికొత్తపల్లి మండలం చిన్న కోడెపాకలో నిర్మించిన పల్లె దవాఖాన భవనంతో పాటు దామరంచపల్లి, నిజాంపల్లి, బాలయ్యపల్లి గ్రామాల్లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. జిల్లా వైద్యాధికారి మధుసూదన్, వైద్యాధికారి హిమబిందు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుంటోజు కిష్టయ్య, పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య, నాయకులు పాల్గొన్నారు.

కాటారం ప్రధాన రహదారిపై ధర్నా చేస్తున్న దళిత బంధు సాధన సమితి నాయకులు

దళితబంధు లబ్ధిదారుల ఆందోళన

మహదేవపూర్ (కాటారం), ఏప్రిల్ 12 : కాటారం మండలకేంద్రంలోని ప్రధాన రహదారిపై దళితబంధు సాధన సమితి ఆధ్వర్యంలో లబ్ధిదారులు శనివారం ఆందోళన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేయగా కలెక్టర్ వచ్చేదాక నిరసన ఆపేది లేదని రోడ్డుపైనే భీష్మించి కూర్చున్నారు. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్ప